
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 5 డిసెంబరు 2024


## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది
## ఎల్లమ్మ ఆలయంలో పూజలు

: రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్






మిగతా 5లో


## ఎస్సీ వర్గీకరణ కు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్




మిగతా 8లో


## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోరుతూ మంత్రి పొంగులేటికీ జేఏసీ వినతి

సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటికి జేఏసీ కృతజ్ఞతలు




మిగతా 4లో


## ఇందిరా మహిళా శక్తి సంఘాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






మిగతా 8లో


## ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి

:జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి




మిగతా 8లో

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సీమంతాలు



కొండపాక మేజర్ న్యూస్.... సిద్దిపేట జిల్లా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 162 క్లబ్ ఆధ్వర్యంలో 32 మంది గర్భిణీలకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిద్దిపేట జిల్లా డి డబ్ల్యూ ఓ శారద పాల్గొని చేర్యాల ప్రాజెక్టు సిడిపిఓ రమాదేవి జిల్లా క్లబ్బు గవర్నర్ చె క్ల ము బాలచందర్ లు పాల్గొని మాట్లాడారు మండల పరిధిలోని బందారం గ్రామంలో బుధవారం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం చిన్నపిల్లలకు అన్నప్రసాన అక్షర అభ్యాసం నిర్వహించారు ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ శారద మాట్లాడుతూ ఒక మహిళ తాను ఎన్నో బంధాలతో ముడిపడిందని అందులో భాగంగా సీమంత కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదని వారన్నారు ఈ కార్యక్రమంలో బందారం అంకిరెడ్డిపల్లి తిమ్మాయిపల్లి వెంకటాపూర్ గ్రామాలకు చెందిన గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టిన లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటారని ఆమె పేర్కొన్నారు ప్రతి గర్భిణీ వారి పిల్లలకు జన్మనిచ్చినప్పుడు వారితో పాటు పిల్లలు కూడా ఆరోగ్యవంతంగా పుట్టాలని వారు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లికి ఆనందం కలుగుతుందని వారు అన్నారు ప్రతి గర్భిణీ మహిళలు తల్లులు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు ప్రతి మహిళ గర్భిణీ అయినప్పటినుండి పిల్లలకు జన్మనిచ్చే వరకు మంచి ఆహారం తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డలు క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో 250 మందికి భోజన సదుపాయం కల్పించారు వారికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సౌత్ మల్టిపుల్ జాయింట్ పి ఆర్ ఓ సోమ వనజ ఐసీసీ కమిటీ మెంబర్ బె జుగామ ఆత్మ రాములు పెద్ది వైకుంఠం వి డి జి వన్ సోమ శివకుమార్ టు పెద్ది రామచంద్రం క్లబ్బు సభ్యులు గొల్లపల్లి మధుసూదన్ రెడ్డి కొండ వెంకటేశం క్యాబినెట్ కార్యదర్శి గంద ఈశ్వర్ చరణ్ ఇతర అలై క్లబ్ సభ్యులు తాజా మాజా సర్పంచ్ గజ్వేల్ రజిత కరుణాకర్ రెడ్డి అంగన్వాడి టీచర్లు పి రజిత సిహెచ్ అండాల్ నవ్వులే ముత్యాలు ఆర్ పద్మ స్వప్న గంగాధర్ సాయిబాబా భాగ్య గర్భిణీలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో ప్రజా పాలన విజయోత్సవాలు



కొమురవెల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలనా ప్రజావిజయోత్సవములలో ఈరోజు నాలుగవ రోజు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఉదయం గోపూజ మహాగణపతి పూజా వేద పారాయణం స్వస్తిపుణ్యాహవాచనం రక్షాబంధనం అగ్ని ప్రతిష్ట పూర్వకంగా లక్ష్మీ గణపతి, దిక్పాలక, నవగ్రహ, దుర్గ, లిరుద్రహెూమంలి , జయాధిహెూమం నిర్వహించి తెలంగాణ రాష్ట్రము సర్వతో ముఖంగా అభివృద్ధి చెందాలని సంకల్పించి మహా పూర్ణాహుతి నిర్వహించారు అనంతరం, శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణం,స్వామివారికి మహా రుద్రాభిషేకము మహా మంగళహారతి మహా మంత్రపుష్పం సమర్పణ చేసి భక్తులకు ఆశీర్వచన మరియూ తీర్థప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంతో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు : ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటలకు ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని ఆర్వీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించచరు. శిబిరంలో జిన్నారం మండలం వివిధ గ్రామలకు చెందిన ప్రజలు 250 మంది పాల్గొన్నారు.వీరిలో 30 మందికి కంటి సమస్యలు ఉన్నట్టు తెలిపారు.అనంతరం ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ మాట్లాడుతూ.... పారిశ్రామికవాడలోని పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం త్వరలోనే కంటి చూపు సరిగా లేని రోగులకు ఆర్వీఎం ఆసుపత్రి వద్ద కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నందుకు స్థానిక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశ్ చారి, జిన్నారం మాజీ ఎంపీపీ ఎం. రవీందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి జానభాయి, మాజీ వార్డ్ మెంబర్స్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ నుంచి పన్ను వసూలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని ట్రాన్సజెన్ పరిశ్రమ యజమాన్యం బుధవారం ఆస్తి పన్ను చెల్లించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంగతాయారు ను కలిసిన పరిశ్రమ ప్రతినిధులు గత సంవత్సరానికి చెందిన 1,91,260 రూపాయలు చెక్కు రూపంలో చెల్లించారు. అనంతరం కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో 1587.02 లక్షల పన్నులకు గాను పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. దాదాపు 58% శాతం పన్ను వసూలైన్దన్నారు.సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని పరిశ్రమ యాజమాన్యాలకు,స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 6న కౌడిపల్లి లో జరిగేగౌడ హక్కుల పోరాట సమితి సభను విజయవంతం చేయాలి :గౌడ హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్: ఈనెల ఆరో తేదీన కౌడిపల్లి లో నీ ఎల్లమ్మ దేవాలయం వద్దజరిగే గౌడ సంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా గౌడ హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి రాజ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ ఆరో తేదీన నిర్వహించే గౌడ హక్కుల పోరాట సమితి నిర్వహించే సభను మెదక్ జిల్లా నుండి గౌడ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్మేటి విజయకుమార్ గౌడ్ వస్తున్నారని గౌడ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి అందించిన పీర ఎస్సై శంకర్




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గత 15 రోజుల క్రితం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన నిమ్మ గోపాల్ తన ఫోన్ పోగొట్టుకున్నానని ఫిర్యాదు అందించడంతో బుధవారం పెద్ద శంకరంపేట ఎస్సై బాధితునికి పోలీస్ స్టేషన్లో పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి అందించారు.. గోపాల్ ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను రికవరీ చేసి బాధితునికి అందించారు.. ఎవరైనా తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఐ ఎం ఈ ఐ ఫోన్ నెంబర్తో ఫిర్యాదు చేయాలన్నారు.. సి. ఈ ఐ ఆర్ నమోదు చేసినట్లయితే పోగొట్టుకున్న ఫోన్ లను తిరిగి పొందవచ్చు అన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి

### తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు హరీష్ కుమార్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు హరీష్ కుమార్ పేర్కొన్నారు.. పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ ఉపాధ్యాయులు తెలంగాణ కాంట్రాక్ట్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ కరపత్రాన్ని బుధవారం వారు ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 2004 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల రెండు లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు తీరని నష్టం వాటిల్లుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. పదవి విరమణ అనంతరం ఎలాంటి ఆర్థిక భరోసా లేకపోవడం వల్ల బతుకులు దుర్భరంగా మారుతుందని పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పెన్షన్




విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాధారాలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి

చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : మచ్చలేని మనిషి హరీష్ రావు పై నిరాధార ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టాలని చూస్తే రేవంత్ రెడ్డికి, చక్రధర్ గౌడ్ కు తగిన శాస్తి తప్పదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ తో కలిసి మాట్లాడారు. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని..పూటకో పార్టీ మారే చక్రధర్ కు హరీష్ రావు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. నికార్సైన ప్రజల మనసు చూరగొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావుపై కావాలని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజల్లో చులకన చేయాలనే ఆలోచన ఆకాశం వైపు చూసి ఉమ్మి వేయడమేనని ఎద్దేవాచేశారు.ప్రజా పాలన చేతకాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రిని ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన, రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న హరీష్ పై అనవసర ఆరోపణలు చేసి నోరు మూయాలని చూస్తే బంతిని నేలకేసి కొట్టినట్లేనని అన్నారు. చక్రధర్ గౌడ్ పిచ్చి మాటలు మానుకోకుంటే తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి విమర్శలు మానుకొని ఇచ్చిన హామీలను



నెరవేర్చి, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ ములకల కనకరాజు, ఎంపిటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, గుజ్జ రాజు ఉన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ మద్దూర్ పోలీసుల దాడులు

మద్దూర్ మేజర్ న్యూస్: మద్దూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని దోర్నాల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మద్దూరు పోలీసులు తమ సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ స్టార్ స్పోర్ట్స్ అధికారులు తెలిపారు. ఎస్సై షక్ మహబూబ్ టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోర్నాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడులు నిర్వహించి మైదుకూరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం ఎనిమిది మంది ఆడుతుండగా ముగ్గురు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. వారి వద్ద నుండి 4780 నగదు 6 మొబైల్ ఫోన్లు ఆరు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఫామ్ హౌస్లలో ఇండ్లలో పేకాట బహిరంగ ప్రదేశాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు కోపంగా ఉంచుతామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి బాలికల బాక్సింగ్ పోటీల్లో

## క్యాంస పథకం సాధించిన శివాని: అభినందించిన ఎంఈఓ బి.సత్తయ్య

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో నిర్వహించిన ఎస్జీఎఫ్ 68వ బాక్సింగ్ అండర్ 17 బాలికల క్రీడా పోటీల లో కుకునూరుపల్లి జడ్పిహెచ్ఎస్ లో తొమ్మిదివ తరగతి చదువుతున్న నల్ల శివాని అత్యంత ప్రతిభ కనబరిచి క్యాంస పథకం సాధించింది.ఎంఈఓ బచ్చలి సత్తయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే టెన్నికాయిట్ హ్యాండ్ బాల్ టేబుల్టెన్నిస్ క్రీడల్లో పదిమంది విద్యార్థులు పాఠశాల నుండి రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర స్థాయిలో క్యాంస పథకం సాధించిన విద్యార్థి శివాని ని ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ అభినందించారు.




# గ్రంథాలయం నిర్మాణానికి స్థలం పరిశీలన

## - 50 లక్షల నిధులు మంజూరుదం- గ్రంథాలయ మెదక్ జిల్లా చైర్మన్ సుహాసిని రెడ్డి



రేగోడు మేజర్ న్యూస్: గ్రంథాలయం భవన నిర్మాణానికి మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి సిబ్బందితో కలిసి మండల కేంద్రమైన రేగోడులో బుధవారం స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ ద్వారా గ్రంథాలయం నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని ఈ నిర్మాణం 240 గజాల్లో చేపట్టబోతు న్నామని, 25 లక్షల నిధులు రిలీజ్ అవడం జరిగిందని, టెండర్ల ద్వారా ప్రక్రియ పూర్తి చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్య– సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గ్రంథాలయాన్ని నిర్మించడం జరుగుతుందని జిల్లా చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం జిల్లా సెక్రెటరీ వంశీకృష్ణ ,సిబ్బంది నరేందర్ రెడ్డి, శంకర్, యాదగిరి, లైబ్రేరియన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

### కస్తూర్బా గాంధీ చేర్యాల పాఠశాలలో వంట చేయుటకు మహిళలు కావలెను

## మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య



చేర్యాల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంట చేయుటకు ఇద్దరు మహిళలు కావాలని మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మహిళలు వంట అనుభవం ఉండి, ఏడవ తరగతి పాసై ఉన్నవారు అర్హులని అన్నారు. వీరికి నెలకు 9750 రూపాయల జీతము అని అన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈనెల తొమ్మిదవ తేదీలోపు ఉదయం 10 నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు పని వేళలో కస్తూర్బా గాంధీ పాఠశాలను సంప్రదించి అప్లికేషన్ రాసి, ఆధార్ కార్డు జిరాక్స్, ఏడవ తరగతి సర్టిఫికెట్ జిరాక్స్, 5 పాస్పోర్ట్ సైజు ఫోటోలు అందజేయాలన్నారు.

# అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం




బెజ్జంకి న్యూస్: మండల పరిధిలోని వడ్లూరు గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా జంగపల్లి పోచయ్య,ఉపాధ్యక్షులుగా బెజ్జంకి రమేష్,ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి అనిల్,కోశాధికారిగా మాంకాలి రవీందర్,సంయుక్త కార్యదర్శిగా మాంకాలి రాజకుమార్,గౌరవ సలహాదారులుగా మిట్టపల్లిభూపతి,కార్యవర్గ సభ్యులుగా రాగటి మహేందర్,కొమ్ము అజయ్,అరుణ్,మంకాలి రంజిత్,స్వామి,శివాజీదత్,మహేందర్,శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.రాసూరి మల్లికార్జున్,మంకాలి ప్రవీణ్,మంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కళా ప్రదర్శనలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి .. కోలపల్లి . జముల నాయక్ తండ గ్రామాలలో సాంస్కృతిక కళాకారులు జానపద గేయాల రూపంలో పాటలు పాడుతూ ప్రజలకు ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో కళాబృందం బాధ్యులు సిద్దులు మాధవి కృష్ణ ఎల్లయ్య శేఖర్ విజయలక్ష్మి . ఎల్లం .. దేవదాస్ రామారావు.. నరసయ్య ఆయా గ్రామాల్లో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోరుతూ మంత్రి పొంగులేటికీ జేపీసీ వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటికి జేపీసీ కృతజ్ఞతలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జేపీసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. చేర్యాల ఔనత్యాన్ని గత రాజకీయ భౌగోళిక సామాజిక ఉద్యమ చరిత్ర గురించి చెప్పారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మొదలుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేర్యాల ప్రాంతానికి ఉన్నటువంటి భౌగోళిక పరిస్థితులతో పాటు 2009 డిలిమిటేషన్ లో నియోజకవర్గాన్ని రద్దు చేయడంతో పాటు 2016లో నూతన జిల్లాల ఏర్పడుతూ చేర్యాల ప్రాంతానికి జరిగిన భారీ రాజకీయ భౌగోళిక ఆర్థిక నష్టాలను పూర్తిగా వివరించారు. ఈప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలలో ఏ రకంగా నష్టం జరిగిందని జరిగిన పరిస్థితులను వివరంగా చెప్పారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి పది రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి జేపీసీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. జేపీసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్,పుర్మ ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, సనవాల ప్రసాద్, పాకాల ఇసాక్, నల్లనాగుల వెంకటా చారి, కామిడి జీవన్ రెడ్డి, మెరుగు కృష్ణ, మెరుగు శ్రీనివాస్, కొమ్ము నర్సింగరావు, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల్ రాజు, సుందరగిరి భాస్కర్, ముంజే మల్లేశం, జక్కిరెడ్డి సుదర్శన్, ఆడెపు నరేందర్, కొమ్ము రవి, మేక మల్లేశం, కోల సాయిలు, సనాది భాస్కర్, దాసరి శ్రీకాంత్, పిల్లి చంద్రం, అందె నాని బాబు, చేటుకూరి కమలాకర్, గద్దల మహేందర్, బందీగ రాకేష్ కృష్ణ, ముస్త్యాల యాదగిరి, చెవిటి లింగం, ఈరి భూమయ్య, జంగిలి యదగిరి, రామగళ్ల నరేష్, కొండపాక భిక్షపతి, బైరగోని భాను గౌడ్, శెవల్ల రాజయ్య, గూడెపు మహేష్, ఆరే సాయిలు, వజ్రోజు శంకరాచారి, శ్రీనివాస్ నాయక్, మెడిచెల్మి రాకేష్, కొల్పుల రాజేష్, ఎండి. కలిం, ఏదుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ విజయానికి ఏడాది పూర్తి

చిన్నకోడూరు మేజర్ న్యూస్ : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జు యాదవ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజ్జు యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రాజకీయ అరంగేట్రం చేసినటువంటి నాయకుడు పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజ్ నుంచి తెలంగాణ ఉద్యమంలో..అధికారంలో ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజల కోసం ఇచ్చిన మాట మేరకు కట్టుబడి ఉండే నాయకుడు పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. ఒక ఉద్యమ స్ఫూర్తి కలిగినటువంటి నాయకుడు పొన్నం ప్రభాకర్ పరిపాలన దిశగా పూర్తిస్థాయిలో అవగాహన కలిగినటువంటి



నాయకుడిని మన ప్రాంత అభివృద్ధి కొరకు వినియోగించుకొని,ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందమన్నారు. సిద్ధిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తనకే కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

# ఫ్యాక్షనిస్టు రాజకీయాలు మానుకోవాలి..?

## : ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టుల రాజకీయాలు సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన పథకాలు అమలు చేయాలని ప్రశ్నిస్తే గొంతులను నొక్కలని సిఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు రాజకీయాన్ని ప్రోత్సహిస్తూ, ప్రశ్నించిన హరీష్ రావుపై పెట్టిన కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.కక్షతో సీఎం రేవంత్ రెడ్డి హరీష్ రావుపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఆడలేక పాత గజ్జలు అన్నట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం చేతకాక, ఇలాంటి అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ తేరా లేపుతున్నారని గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములు దౌర్జన్యం చేస్తే ఏలాంటి కేలుండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అక్రమంగా ఎన్ని కేసులు పెట్టిన ప్రజల తరపున ఆరు గ్యారెంటీలు అమలు అయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ , నాయకులు జైపాల్ రెడ్డి , ఆర్ వెంకటేశ్వర్లు, నాగరాజుగౌడ్, విష్ణు, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శిగా శానగొండ శరత్..



బెజ్జంకి,సూర్యన్యూస్: ఇటీవల ఐవైసీ యాప్ అన్ లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మానకొండూరు నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శిగా శానగొండ శరత్, యూత్ మండలాధ్యక్షుడిగా కర్రావుల సందీప్ ఎన్నికయ్యారు.ఈ మేరకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ, మండల యువత సహకరించి తమ మీద ఉన్న నమ్మకంతో పదవి అందించినందుకు సంతోషంగా ఉందని తమ వంతుగా ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషిచేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,స్థానిక నాయకులకు,యువతకు శరత్,సందీప్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత

### మహిళా సంఘాల ద్వారా ఆర్థిక పురోగతి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాలలో భాగంగా.. బుధవారం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నాలుగు మహిళా స్వయం సహాక సంఘాలకు మంజూరైన 50 లక్షల రూపాయల చెక్కును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుండి అందిస్తున్నారు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగ తాయారు, సీనియర్ నాయకులు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఆర్పో నర్సింలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా బాల్ నర్సయ్య



కొండపాక మేజర్ న్యూస్ : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా అమ్ముల బాల్ నరసయ్యను తిరిగి కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు డిసెంబర్ ఒకటి రెండు తేదీలలో గజ్వేల్ లో నిర్వహించిన సిపిఎం మహాసభలో 21 మంది సభ్యులతో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన తిరిగి బాల నరసయ్యను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక కర్షక ప్రజా సమస్యలపై పోరాటాలను గుర్తించి తమపై నమ్మకంతో తిరిగి బాధ్యతను చెప్పారని పార్టీ ఇచ్చిన పిలుపు అమలు చేస్తారని కమిటీ సభ్యులు ఎన్నుకున్న పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి

### : ఎంఈఓ బి.సత్తయ్య



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్ : ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంపొందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బి.సత్తయ్య తెలిపారు. మండల పరిధిలోని మాత్ పల్లి కాశీ నగర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి పలు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందివాలని నిర్వాహకులకు తెలిపారు. మాత్పల్లి పాఠశాల ఉపాధ్యాయుడు రాజనర్సింహ విద్యార్థులకు అవసరమయ్యే చిత్రాలను వేస్తూ అవగాహన కల్పించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, సిఆర్పి సంతోష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వంహించిన

## : రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులు రావద్దని ప్రజా సంక్షేమంలో లోటు లేకుండా చూడాలని ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో ఉద్యోగ అవకాశాలతో బాగుండాలని ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి సంవత్సరం పూర్తి అయిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు జరుగుతున్నాయన్నారు. బుధవారం నుండి 9 వ తేది వరకు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ ప్రజా సంక్షేమం ప్రకృతి పాడి పంటలతో, ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర ప్రజలకు అంత మంచిగా ఉండాలని అన్ని దేవాలయాలు, చర్చిలు , గురుద్వారాలో ప్రార్థనలు జరుగుతున్నాయన్నారు.హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయి మంత్రిగా అవకాశం వచ్చిందని, అందరికీ అందుబాటులో ఉంటానని మంచి పేరు తీసుకొస్తామన్నారు. నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, మంత్రిగా నా శాఖ విది నిర్వహణలో మాత్రమే నిమగ్నం అయి ఉన్నానని,ప్రజలను కలవడంలో ఇబ్బందులు వచ్చిన అర్థం చేసుకుంటున్నారన్నారు. కార్యాలయంలో ప్రత్యేక నెంబర్ వాట్సాప్ ఉంటుందన్నారు. ప్రత్యేక అపాయింట్మెంట్ కోసం హుస్నాబాద్ ప్రజల సమస్యలపై అక్కడ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నామని,7వ తేది మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు ప్రతి మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపై మండల నేతలు ప్రెస్ మీట్ లు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యశ్రీ,,మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ లబ్దిదారుల తదితర వాటిపై మాట్లాడతారని, మూడు మార్కెట్ కమిటీలకు కొత్త పాలక వర్గాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నాలుగు దేవాలయాలకు కమిటీలు రావాల్సి ఉందనీ పని చేసే వారికి పదవులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారు సిద్ధంగా ఉండాలని,మాకు ఎన్నికల్లో సహకరించిన సీపీఐకి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురావాలని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు. చౌటపల్లి గ్రామస్తులకు బలవంతం చేయడం లేదని, పారిశ్రామిక కారిడార్ కు సహకరించాలని వారికి ఎక్కడ అన్యాయం చేయమన్నారు.టూరిజం పరంగా మహా సముద్రం గండి, ఎల్లమ్మ ,చెరువు సర్వాయి పాపన్న కోట ,సింగరాయ జాతరలను టూరిజం గా అభివృద్ధి చేస్తామన్నారు.నియోజకవర్గంలో ఉన్న 160 గ్రామాల్లో ఎంత భూమి ఉంది ఎంత నీటి పారుదల జరుగుతుంది అనే డిటైల్స్ తెలుసుకుంటున్నామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందిస్తామని,కోహెడ మండలం బస్వాపూర్ ,మొరేటి పల్లి గ్రామాలకు రంగనాయక సాగర్ నుండి సాగు నీరు అందుతుందని కొంత భూసేకరణ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సైదాపూర్ కెనాల్ 3 కింద 230 కోట్లు కేటాయిస్తే పూర్తవుతుందని, ఎల్కతుర్తి, భీమదేవరపల్లికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎడమ కుడి కాలువల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని, భూసేకరణ జరుగుతుందని ఎత్తయిన ప్రాంతం కాలువల నిర్మాణానికి అందరూ సహకరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు.రాష్ట్రంలో



115 కోట్ల మంది మహిళలు ఇప్పటికీ ఉచితంగా ప్రయాణం చేశారని, ఉచిత విద్యుత్,500 గ్యాస్ ఇస్తున్నామన్నారు.డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు 40 శాతం పెంచామని,నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు.2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ పూర్తయిందని,ఇంకా ఎవరికైనా కాకపోతే నాకు సమాచారం ఇవ్వాలని కోరారు.2 లక్షల రూపాయల పైన ఉన్నవారికి షెడ్యూల్ విడుదల అవుతుందని, పైన ఉన్న డబ్బులు చెల్లిస్తే మాఫీ అవుతుందన్నారు.దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అన్నారు. మేము ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తున్నామని,ఆర్థిక విధ్వంసంతో కొన్ని పథకాలు జాప్యం జరిగిందన్నారు.మేము ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని,10 ఏళ్లు అధికారంలో ఉన్న వారు ఇచ్చిన హామీలు ఏంటి ఎన్ని అమలు చేసారన్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుచుతానని ఇప్పటికీ దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు హుస్నాబాద్లో వివిధ పనుల అభివృద్ధికి విడుదల అయ్యాయన్నారు.ప్రకృతి పరంగా ప్రమాద ఘంటిక మోగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వం అప్రమత్తంగా ఉందనీ, భూకంపం చిన్నగా వచ్చిందని సమాచారం వస్తుంది .ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవు.. ఎక్కడ అతి ప్రాణ నష్టాలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు కంది తిరుపతి రెడ్డి, సుధాకర్, వైస్ చైర్మన్ బంక చందు, కౌన్సిలర్లు చిత్తారి పద్మ ,వల్లపు రాజు, భూక్య సరోజన, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, ఎండి హసన్, గట్టు రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ





కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఐదు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఛైర్మన్ గౌరిట్యాల వెంకటకిషన్, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని మంచి పేరు సంపాదించాలని సూచించారు. గతంలో వాటర్ ఫీల్టర్ అందజేశారని అలాగే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ ముంజ మంజుల, నాయకులు నాగరాజు, ఉపాధ్యాయులు ఓదేలు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న వార్డ్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ద్వారా రామచంద్రాపురంలో గతంలో లబ్ది పొందిన దివ్యాంగులకు పరికరాల పంపిణీ అనగా వీల్ చైర్లు,ట్రై సైకిళ్లను స్థానిక కాంగ్రెస్ నాయకుల,ప్రజాప్రతినిదూలతో కలిసి పంపిణి చెయ్యడం జరిగింది.కార్పొరేటర్ మాట్లాడుతు వైకల్యం దేనికీ అడ్డురాదని,ఆత్మస్థైర్యంతో అవిటితనాన్ని జయిస్తూ ముందుకు కదులుతున్న దివ్యాంగులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుకుంటున్న అని తెలిపారు.వారితో కమ్యూనిటీ ఆఫీసర్ జ్యోతి,మావీన్ గౌడ్,టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ కపూర్,మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్,పీటర్,రంజీ,శాంతమ్మ,నవీన్ గౌడ్,సంపత్ గౌడ్,సంతోష్,మహిపాల్ గౌడ్,కావలి నగేష్,సీఎం మల్లేష్,హబీబ్,ఎల్వర్తి మల్లేష్,రాజేష్,సామ్రాట్,రఫీ ,శ్రీకాంత్,రవి,రమేష్,హన్మంతు,ప్రీతీ గౌడ్,అశ్విని,విజయలక్ష్మి తదితరులు.

# ఎస్సీ వర్గీకరణ కు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఏక సభ్య కమిషన్ చైర్మన్ కుస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నుండి ఏక సభ్య కమిషన్ చైర్మన్ వినతులు స్వీకరించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ కుల సంఘాల నుండి 212 వినతులు అందాయని తెలిపారు .ఎస్సీ వర్గీకరణకు సంబంధించి న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేయడం కోసం కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని ఎస్సి వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి కుల సంఘాల అభ్యర్థనలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ



విచారణకు హాజరై తమ తమ వినతులను కమిషన్ కు అందించారు. వర్గీకరణ విషయంలో నిర్ణయాలు సమర్థవంతంగా తీసుకుంటే ఎస్సీ వర్గాలకు మరింత సంక్షేమం చేకూరుతుందని హాజరైన వివిధ సంఘాలు నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం కంది మండలకేంద్రం లోని ఎస్సి కాలనీ ని సందర్శించారు , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీధర్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా సాంఘికసంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత అధికారులు ,వివిధసంఘాలనాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు



రామచంద్రపురం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా డిసెంబర్ 1నుండి 9 ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలతో పాటు విద్యుత్ అలంకరణ 4 కూడళ్ళలో చేపట్టడం జరిగింది,పురపాలక శాఖ తరపున ముఖ్యంగా డిసెంబర్ 3వ తేదీ ని అర్బన్ డే పురస్కరించుకొని తెల్లాపూర్ పురపాలక సంఘం యందు గౌరవ చైర్పర్సన్ శ్రీమతి లలితా సోమిరెడ్డి అధ్యక్షతన పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.అర్బన్ డే కార్యక్రమానికి పురపాలక శాఖ తరపున ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.సాయినాథ్ డిప్యూటీ డైరెక్టర్ గారు, శ్రీ ఎమ్. సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో శ్రీ బాలగోని రాములు గౌడ్ వైస్ చైర్ పర్సన్ మరియు గౌరవ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్న ఇట్టి ప్రజా విజయోత్సవాలలో భాగంగా మున్సిపల్ కార్యాలయం కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజా విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది, అనంతరం కాంటినెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మరియు మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి వారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వటం జరిగింది, గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి లలితా సోమిరెడ్డి గారి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పి.పి.ఈ కిట్స్ పంపిణీ చేయడం, తెల్లాపూర్ పురపాలక సంఘ పరిధిలో 5 చెత్తతో పేరుకుపోయిన ప్రాంతాలలో ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి అక్కడ ఉన్నటువంటి చెత్తను పెద్ద మొత్తం లో శుభ్రం చేయించి అక్కడ ముగ్గులు వేయడం అనేది అభినందనీయమని అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని వారి పనితనానికి గుర్తింపుగా పలువురు పారిశుధ్య కార్మికులను శాలువాలు పూలదండలు మరియు ప్రశంసా పత్రాలతో సన్మానించడం జరిగింది. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగాతెలియజేసినారు. శ్రీ వి సాయినాథ్ అడిషనల్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం అనేది ప్రభుత్వ వ్యవస్థలో చెప్పడం జరిగింది. తదుపరి జెడ్ పి హెచ్ ఎస్ తెల్లాపూర్ యు పి ఎస్ ఉస్మాన్ నగర్, తెలంగాణ మోడల్ స్కూల్, వెల్మెల పాఠశాల విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి చక్కని ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు కూడావెంటనే అందజేయడం జరిగింది. పిల్లలు ఆటపాటలతో పాటు




మానసిక ఉల్లాసంతో చక్కటి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి గారు పిల్లలను అభినందించడం జరిగింది. ఇట్టి ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 9వ తారీకు వరకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని చెప్పడం జరిగింది.అనంతరం ఎపిజివిబి బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఎస్ హెచ్ జి సభ్యుల ద్వారా1 కోటి రూపాయల చెక్కును వీధి వ్యాపారులకు అందజేయడం జరిగింది. ఇట్టి ప్రజా విజయోత్సవ కార్యక్రమాల కు గౌరవ వార్డు కౌన్సిలర్లు . పి లచ్చిరాం గారు, కొల్లూరు భరత్ కుమార్ గారు, కంచర్ల శ్రీశైలం గారు, పలువురు ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపాల్ డిఈఈసత్యనారాయణ , మహేష్ టిసిఎస్, శ్రీమతి మౌనిక ఎఈఒ.ఆర్ ఒవెంకటరామయ్య , మాధురి సీనియర్ అసిస్టెంట్ వార్డ్ ఆఫీసర్లు,పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు మరియు మున్సిపల్ సిబ్బంది అందరు పాల్గొని Urban day కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



తూప్రాన్ మేజర్ న్యూస్: డ్రగ్స్ గంజాయి వంటి మత్తుపార్థాలకు దూరంగా ఉండాలని టీఎస్ డిఎస్పి పుష్ప కుమార్ అన్నారు. బుధవారం గీతా జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ న్యాబ్ డీఎస్పీ పుష్పకుమార్, ఇన్స్పెక్టర్ రాము, సీఐ రంగా కృష్ణ, ఎస్సై శివానందం తదితరులు పాల్గొన్నారు.

## యూత్ మండలాధ్యక్షుడిగా కర్రావుల సందీప్



బెజ్జంకి న్యూస్:యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా కర్రావుల సందీప్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యూత్ మండలాధ్యక్షుడుగా ఎన్నికైన సందీప్ మాట్లాడుతూ మండల యువత సహకరించి తన మీద ఉన్న నమ్మకంతో పదవి అందించినందుకు సంతోషంగా ఉందని తన వంతుగా ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా కృషిచేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,స్థానిక నాయకులకు,యువతకు కర్రావుల సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.


# నిర్లక్ష్యపు హాస్టల్ వార్డెన్ పై చర్యలు తప్పవు



### - ఉన్నతాధికారులకు ఫిర్యాదు -తహశీల్దారు జయలక్ష్మి

చిన్న కోడూరు,మేజర్ న్యూస్ : హాస్టల్ విద్యార్థుకు వసతుల పట్ల జాగ్రత్తలు తీసుకోకుంటే చర్యలు తప్పవని తహసిల్దార్ జయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని ఎస్సీ, బీసీ హాస్టల్, కస్తూర్భా పాఠశాలను సందర్శించారు.రికార్డులను, వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థిని,విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని..మెరుగైన ఆహారం అందించాని సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, వంట వసతులు ఎప్పటికప్పుడు వార్డెన్లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వము వసతి గృహాల పట్ల సీరియస్ గా పర్య వేక్షిస్తుందన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో వార్డెన్ లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, వార్డెన్ కు ఫోను ద్వారా సమాచారం అందించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తహశీల్దార్ జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోమిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు ఉన్నారు.

## క్వారీ గుంత వద్దకు స్నానానికి వెళ్లి ఒకరి అదృశ్యం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిధిలో కాజిపల్లి జిఎంఆర్ కాలనీ సమీపంలో గల ఓ క్వారీ నీటి గుంత లో స్నానానికని వెళ్లి మునిగిపోయిన ఉదంతమిది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం చిట్యాల రవి, చిట్యాల రఘు ఇద్దరు కలిసి ఓ క్వారీ సమీపంలోని నీటి గుంత లో స్నానానికని బుధవారం వెళ్లారని ఇద్దరు కలిసి స్నానం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు రవి నీటిలో మునిగిపోయాడన్నారు.గజ ఈతగాళ్లతో ప్రయత్నం చేసినా ప్రయత్నించిన రవి ఆచూకీ లభించలేదన్నారు.కాగా గత నాలుగు నెలల కిందట మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామం నుంచి జిఎంఆర్ కాలనీకు వచ్చి కూలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నారని తెలిపారు. సంఘటన స్థలాన్ని బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డ్ లోని హౌసింగ్ బోర్డ్, భరత్ నగర్ కాలనీలో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ చైర్మన్ Nc. రాజమౌళి మరియు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చెత్త సేకరణ లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్ .మరియు కమీషనర్ తెలిపరు. పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమ దానం చేయాలని తడి పొడి చెత్తను వేరు చేసి ప్రతి రోజు వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. తడి పొడి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అలాగే చెత్తను రోడ్డు మీద కానీ మొరిలో కాలువలో, వార్డ్ లలో కాలి ప్రదేశలో కానీ వేయరాదని అలా వేసిన వారిని గుర్తించి వారికి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీనీ ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిడడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే తడి చెత్త పొడి చెత్త చక్కగా వేరు చేసిన వారిని చైర్మన్ %చీజ% రాజమౌళి కమీషనర్ గోల్కొండ నర్సయ్య శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రోజు



కూడా ఇలాగే కొనసాగించాలి వారికీ అబిందందించారు. అలాగే రోజు ఒక వార్డ్‌లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుతుం దనియా నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైసిల్ ఫౌండేషన్ వారు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, హౌసింగ్ బోర్డు అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నాయకులు మల్లేశం గౌడ్, రాజారామ్, మహబూబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు శేషం శ్రీనివాస్ గారు, అతేల్లి శ్రీనివాస్, %ౌా% పద్మ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులకు నిరసన ర్యాలీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. దాడులకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ, అనంతరం జిల్లా కలెక్టరేట్ ముందు నరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు హిందూ సంఘాల నాయకులు, స్వామీజీలు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా కాసర్ల యాదగిరి నియామకం

సిద్దిపేట:మేజర్ న్యూస్: ధర్మ సమాజ్ పార్టీకి అనుబంధంగా పని చేస్తూ విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను,మెరుగైన వసతులను కల్పించేందుకు ధర్మ స్టూడెంట్ యూనియన్ పనిచేస్తుందని తెలిపారు ధర్మ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి లింగాల సురేష్.బుధవారం ధర్మ స్టూడెంట్ యూనియన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా కాసర్ల యాదగిరిని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు లింగాల సురేష్.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగ విలువలకు లోబడి రాజ్యాంగ చైతన్యం,విద్యార్థి సంక్షేమమే ప్రధాన అంశాలుగా మహాత్మ జ్యోతిరావు పూలే,బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్,కాన్షీరాంల మార్గంలో ధర్మ స్టూడెంట్ యూనియన్ ఏర్పడిందని విద్యార్థి సంక్షేమమే ధ్యేయంగా విద్యార్థి సమస్యల మీద పోరాటాన్ని నిర్వహించి ప్రజాస్వామ్య విలువల్ని నేటి విద్యార్థి లోకానికి అందిస్తుందన్నారు.కాసర్ల యాదగిరి మాట్లాడుతూ తన మీద



నమ్మకంతో తనను జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ లక్ష్యాల మేరకు తను శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన కె.ధనలక్ష్మి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా బస్వాపూర్ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి అలాగే ఇటీవల బదిలిల్లో పదోన్నతి పొంది ప్రధానోపాధ్యాయులు గా వచ్చిన వడ్లకొండ శ్రీనివాస్,ఉపాధ్యాయురాలు సీ.ఎచ్.మంజులకు ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులు,విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఉపాధ్యాయులు బోధిస్తున్న అంశాలను అనుసరిస్తూ భవిష్యత్తులో మంచి భావిభారత పౌరులుగా రాణించాలని



విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారోజు కరాచారి,శ్రీవిద్య,సంతోష,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు: మెదక్ సిఐ రాజశేఖర్ రెడ్డి




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్ సందర్శించిన సీఐ రాజశేఖర్ రెడ్డి కొల్చారం మండలంలో రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ రాజా శేఖర్ రెడ్డి అన్నారు. కొల్చారం పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు సీఐ రాజా శేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రాజ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి 765 డి పైన వాహనాలు ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయానికి మరియు మెదక్ చర్చికి వచ్చే వాహనాల రాకపోకలు పెరిగిపోవడంతో ప్రమాదా ప్రాంతాలైన కిష్టాపూర్, కొల్చారం, కౌడిపల్లి మధ్యలో ఉన్న లోతు వాగు ప్రాంతాలను రోడ్డు భద్రతా పరిశీలన వారితో పరిశీలించడం జరుగుతుందని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సీసీ కెమెరాలు వాటి పనితీరును పరిశీలిస్తామని అన్నారు. సీఐ తో పాటు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కేసీఆర్ పై రాకింగ్రాకేశ్ తీసిన సినిమా చరిత్రలో నిలిచిపోతుంది

### బి.అర్.ఎస్ అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై రాకింగ్రాకేశ్ తీసిన సినిమా చరిత్రలో నిలిచిపోతుందని అని సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం పట్టణం లోని సంగీత్ సినిమా థియేటర్లో 'కేసీఆర్' చిత్రాన్ని రాష్ట్ర నాయకుడు ఆదర్శ్ రెడ్డి సొంత ఖర్చులతో ప్రదర్శించే షోను వారు ప్రారంభించారు.కేసీఆర్ అంటే ఒక చరిత్ర. రాష్ట్రం సాధించడమే కాదు రాష్ట్రాన్ని పదేళ్ళు అద్భుతమైన ప్రగతి పథంలో నడిపిన నాయకుడు కేసీఆర్. కేసీఆర్ స్ఫూర్తి తొని తీసిన సినిమా ను ప్రతి ఒకారు వీక్షించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పటాన్చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, తెల్లపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, గుమ్మడిదల బి.అర్.ఎస్ నాయకులు గోవర్దన్



రెడ్డి ,నియోజకవర్గం బి.అర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా వేద విద్యార్థులకు బాసటగా




సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో బుధవారం గట్టు మంజుల పుట్టినరోజు సందర్భంగా మంజుల ఆర్థిక సహాయంతో సిద్దిపేట అర్బన్ పరిధిలోని కిష్ట సాగర్ లో గల శ్రీ సదానంద భారతి తీర్థ వేద పాఠశాలలోని విద్యార్థులకు నిత్యవసర సరుకులు పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు వాణి మాట్లాడుతూ మంజుల పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందించదగ్గ విషయమని తన కుటుంబ సభ్యులకు శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకున్నారు.అనంతరం మంజుల మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ఆధ్యాత్మిక,ధార్మిక,సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని అందుకే ఆశ్రమంలోని వేద విద్యార్థులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొండూరి మాధవి,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేత

### - తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు




సదాశివపేట మేజర్ న్యూస్ : ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమిమ్ అక్తర్ ను కలిసి వినతి పత్రం అందచేసిన తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు. ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ చేపట్టిన ఏబీసీడీ వర్గీకరణ విషయమై వారిని కలసి సుప్రీమ్ కోర్ట్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగ మాదిగ ఉపాకులాలకు వర్గీకరణతో న్యాయం జరుగుతుంది అని స్టేట్ కమిషన్ చైర్మన్ కి మరియు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి విజ్ఞప్తి చేసిన తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు. ఈ కార్యక్రమం లో కిష్టాపురం రాజు, ఎంఎస్పి సదాశివపేట మండల అధ్యక్షుడు మోహన్, నిజాంపురం మాణిక్ రావు, మారేపల్లి రమేష్, సూర్ణ రాజు, తుడుం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తి, నర్సాయపల్లి, గ్రామాలను సందర్శించిన

## ఇంటర్నల్ ఆడిట్ బృందం



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి నర్సాయపల్లి గ్రామాలను ఇంటర్నల్ ఆడిట్ బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2020 నుండి 2023 సంవత్సరం వరకు జరిగిన సీసీ రోడ్డు పనులు పశువుల పాకలు రెవెన్యూ ప్లాంటేషన్ పాఠశాలలోని కాంపౌండ్ వాల్ మూత్రశాలలను నర్సరీలను ఫీల్డ్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ ఆడిటర్ టీం మెంబెర్ శేషు కుమార్, శ్యామల, ఈసీ పరశురాములు, పి ఆర్ ఏ ఈ వినయ్ రెడ్డి, నూతన పి ఆర్ ఏఈ గౌస్ మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు మాధవ్ జాదవ్, భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, దేవేందర్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని కూటికల్ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సామర్థ్యం సబ్ స్టేషన్ నిర్మాణం కోసం బుధవారం హుస్నాబాద్ డివిజన్ విద్యుత్ శాఖ స్థానిక విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఈ ఈ మాట్లాడుతూ గతంలో హనుమ తండా పరిధిలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఓ రైతుకు చెందిన స్థలాన్ని పరిశీలించగా కొన్ని కారణాలతో ఆ స్థలంలో నిర్మాణా పనులు ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఎంపిక చేసి తమకు అప్పజెప్తే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏ డి ఈ వెంకటేష్ గౌడ్, ఏయ్ రాజు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంఘాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి .....ఇందిరా మహిళా శక్తి సంఘాలకు , ఎస్సీ, ఎస్టీ , బీసీ కార్పొరేషన్లకు బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బ్యాంకర్లను ఆదేశించారు . బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ – ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు . సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి




ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని ఆమె పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు ఈ సమావేశంలో ఆర్బీఐ మేనేజర్ తాన్య, నాబార్డ్



డిడిఎం కృష్ణ తేజ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, పిడీ మెప్మా గీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి


## :జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి



రామాయంపేట మేజర్ న్యూస్ .... రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి సబ్జెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో పలు రికార్డులను పరిశీలించారు.



ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. కళాశాలకు విద్యార్థులందరూ ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. కళాశాలకు రాని విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను కళాశాలకు తీసుకురా వాలని ఈ సందర్భంగా ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టులో 90% మార్కులు వచ్చే విధంగా అధ్యాపకులు, విద్యాబోధన అందించాలని తెలిపారు. ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని చెప్పారు. సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు ఇట్టి విషయంలో అధ్యాపకులు ఎలాంటి



నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కళాశాలలో ఉన్న ప్రొజెక్టర్ను వినియోగంలోకి తీసు కురావాలని ఆదేశించారు. ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు పలు అంశాలు తెలియ జేయాలని సూచించారు. అధ్యాపకులందరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అనంతరం పట్టణంలో ఒకేషనల్ ఎలక్ట్రికల్ విద్యార్థులు నిర్వహిస్తున్ ఆన్ జాబ్ శిక్షణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ విద్యార్థులు నేర్చుకుంటున్న పలు అంశాలను వారిని అడిగి తెలుసు కున్నారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, ఒకేషనల్ అధ్యాపకులు బాల ప్రకాష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసచారి, నరసింహులు గౌడ్, జనరల్ కోర్స్ అధ్యాపకులు బాబురావు, బాలగౌడ్, శ్రీశైలం, యాదగిరి, స్వామి, సురేష్ గౌడ్, శ్రీదేవి, మంగ తదితరులు ఉన్నారు.

# నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో ట్రెక్కింగ్

## మెదక్ పోచారం అభయారణ్యంలో విద్యార్థులకు అవగాహన డీఎఫ్ఓ ఎం. జోజీ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కులో డీఎఫ్ఓ ఎం. జోజీ ఆధ్వర్యంలో బుధవారంఇంజనీరింగ్ విద్యార్థులు ట్రెక్కింగ్ నిర్వహించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో నాలుగో రోజులో భాగంగా బీవీఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, అక్షర పాఠశాల విద్యార్థులతో సైక్లింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు.నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్, నర్సాపూర్ రేంజ్ సిబ్బంది సమక్షంలో అటవీ ప్రాంతం, ఇతర అటవీ కార్యకలాపాలలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, మంటల నివారణ ప్రాముఖ్యత గురించి వివరించారు. పోచారం డిబిసిలో...వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం -2024 సందర్భంగా మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పక్షుల పరిశీలన, వనదర్శిని, డిజిటల్ ఆవిష్కరణల గురించి వివరించారు.ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ జోజి మాట్లాడుతూ ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకల్లో బాగంగా నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజాపాలన .. ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 9వ తేది వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# బంగ్లాదేశ్ హిందువులకు బాసటగా

## సిద్దిపేట హిందూ సమాజం



సిద్ధిపేట:మేజర్ న్యూస్: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపి ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను జైలు నుండి విముక్తి చేయలాని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతి నిధి రంగ తీర్థ స్వామి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందువులపై,మహిళలపై ఇస్లామిక్ ఛాందసవాదులు చేస్తున్న దాడులు,హత్యలు,దోపిడీలు, దహనాలు,అమానవీయ దౌర్జన్యాలు అత్యంత ఆందోళనకరమైనవిగా ఉన్నాయంటూ వాటిని సిద్దిపేట హిందూ ఐక్య వేదిక ఖండిస్తుందని అన్నారు.ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వం,ఇతర ఏజన్సీలు దానిని ఆపడానికి బదులుగా కేవలం మూగ ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు.బంగ్లాదేశ్ లోని హిందువుల స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య మార్గాల ద్వారా లేవనెత్తిన గొంతును అణచివేసేందుకు అన్యాయం,అణచివేత యొక్క కొత్త శకం ఆవిర్భవించినట్టు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి శాంతియుత నిరసనల్లో హిందువులకు నాయకత్వం వహిస్తున్న ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ కృష్ణదాస్ ను బంగ్లాదేశ్ ప్రభుత్వం జైలుకు పంపడం అన్యాయమని బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను తక్షణమే ఆపి చిన్మోయ్ కృష్ణదాస్ ను జైలు నుండి విడుదల చేయాలని హిందూ ఐక్య వేదిక బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.బంగ్లాదేశ్ లోని హిందువులు,ఇతర మైనార్టీలందరిపై అఘాయిత్యాలను ఆపడానికి తన ప్రయత్నాలను కొనసాగించాలని హిందూ ఐక్య వేదిక సిద్ధిపేట, భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశం,గ్లోబల్ కమ్యూనిటీ సంస్థలు బంగ్లాదేశ్ బాధితులకు మద్దతు ఇవ్వాలని ఈ విషయంలో తమ ప్రభుత్వాల నుండి సాధ్యమయ్యే ప్రతి ప్రయత్నాన్ని హిందూ ఐక్య వేదిక కోరుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట బార్ అసోసియేషన్ సభ్యులు కూడా మద్దతుగా నిలిచారు.శాంతియుత నిరసన వ్యక్తం చేస్తూ వేదిక దగ్గరికి వచ్చి వారి గొంతు వినిపించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తాను హిందువుగా పుట్టినందుకు గర్విస్తున్నానని ప్రపంచంలో శాంతి మతం ఏదైనా ఉంది అంటే అది హిందూ మతం,హిందూ ధర్మమేనని ప్రపంచ శాంతిని సోదర సౌభ్రాతృత్వాన్ని కోరుకునేది కేవలం హిందూ ధర్మం మాత్రమే.